
# గంగలకుంట పంచాయతీ పరిధిలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగష్టు 6;**
రెండేళ్ల పాలన లో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం 06-08-26 గురువారం వెల్దుర్తి మండలంలోని, గంగలకుంట పంచాయతీ పరిధిలో జరిగింది.
ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ,వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇన్చార్జ్ రొండి ఆంజనేయులు (ఎంఏ,ఎల్ఎల్ బి) , యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలు అందజేసి ఉపయోగకర వస్తువులు పొందిన విద్యార్థులు.



**కుందుర్పి, ఆగస్టు 6 (జనసముద్రం న్యూస్):**
మండలంలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం స్వచ్ఛ రథం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు విశేష స్పందన తెలిపారు.
విద్యార్థులు తమ వద్ద ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు మరియు ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేశారు. వాటికి బదులుగా వారికి అవసరమైన ఉపయోగకరమైన వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమం సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి సేకరించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని తెలిపారు.
ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, పరమేశ్వర్, జయశ్రీ, అనసూయమ్మ, సుగుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# 10వ వార్డు లో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 6;**
మాచర్ల పట్టణంలోని 10వ వార్డు 95వ బూత్ పరిధిలో నూతన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి గురువారం ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి శివ శంకర్ నాయక్, 95వ బూత్ ఇంచార్జి ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, కోఇంచార్జి పీట్ల రామాంజి, 63వ బూత్ ఇంచార్జి షేక్ జానీ భాష, పదో వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ, బిజెపి టౌన్ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, మంజుల అంజి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సదానిరంజన్ సిద్ధాంతి ఏకగ్రీవ ఎన్నిక



ఎల్కతుర్తి, ఆగస్టు 6: (జనసముద్రం)
యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 300 మంది అర్చకులు పాల్గొని అర్చకుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ధూప దీప నైవేద్య అర్చకులకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రభుత్వ గుర్తింపు, ఆరోగ్య బీమా, పింఛన్, గౌరవ వేతనం, సామాజిక భద్రత, దేవాలయాల్లో సేవల నిర్వహణకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు అర్చకుల ఆర్థిక పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వం దృష్టికి అర్చకుల న్యాయమైన డిమాండ్లను తీసుకెళ్లేందుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ చేపట్టాలని, అవసరమైతే వినతిపత్రాలు సమర్పించడం, ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై కూడా చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం అడ్హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా గొంగళ్ళ మఠం రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సదానిరంజన్ సిద్ధాంతి, కోశాధికారిగా విభూది ప్రభులింగంను ఎన్నుకున్నారు.
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్రంలోని వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సాధన కోసం నిబద్ధతతో పనిచేస్తానని, రాష్ట్రంలోని ప్రతి అర్చకుడిని సంఘటితం చేసి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్న అర్చకులు సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా అర్చకుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ధూప దీప నైవేద్య అర్చకుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ప్రజల హక్కులను గౌరవించడమే సుపరిపాలన లక్ష్యం

## నౌవుడురు గ్రామంలో గురువారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు







**భీమవరం ఆగష్టు 06 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ప్రజల హక్కులను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వం సుపరిపాలన లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం నౌవుడురు గ్రామంలో గురువారం మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే అంజిబాబు పంపిణీ చేసి మాట్లాడారు. పేదవారు రూపాయి, రూపాయి దాచుకుని కొనుకున్న భూములపై వారికి పూర్తి హక్కులు కల్పించే దిశగా పట్టాదార్ పాస్ బుక్ తో రక్షణగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందన్నారు. గతంలో నిర్వహించిన రీ సర్వేలో జరిగిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం సరిచేసి రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులందరికీ అందజేస్తుందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం రైతులకు పాస్ బుక్ లను అందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# మంగళగిరి జనవాణిలో అనంతగిరి మండల సమస్యలపై వినతిపత్రాలు

**- గిరిజనుల తాగునీటి సమస్య, రహదారి నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలి:**
**- జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళి**



**అనంతగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 07:**
అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని గిరిజన గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారి సౌకర్యం లేకపోవడం వంటి కీలక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వినతిపత్రాలు సమర్పించారు. గిరిజన ప్రజల ప్రాథమిక అవసరాలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ ఆయన సంబంధిత అధికారులకు, పార్టీ నాయకులకు సమస్యలను సమగ్రంగా వివరించారు.
ఈ సందర్భంగా విశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, ఉత్తరాంధ్ర మహిళా రీజినల్ కో-ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్లకు వినతిపత్రాలను అందజేసిన చిట్టం మురళి, అనంతగిరి మండలంలోని కివర్ల పంచాయతీ జాలడ గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని వివరించారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రారంభించిన ఈ పథకం గ్రామ ప్రజలకు ఇంకా అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇప్పటికీ గ్రామస్థులు దూర ప్రాంతాల నుంచి నీటిని మోసుకొచ్చే పరిస్థితి నెలకొనిందని, వేసవి కాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తెలిపారు. వెంటనే నిలిచిపోయిన పనులను పూర్తి చేసి గ్రామానికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా, పినకోట పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం గ్రామం నుంచి జీనబాడు పంచాయతీ పరిధిలోని వలసల గరువు గ్రామం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణం అత్యవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం రహదారి లేకపోవడంతో గిరిజనులు రైవాడ రిజర్వాయర్ను చిన్న పడవల ద్వారా దాటి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని, ఇది ప్రతి రోజూ ప్రాణాలతో చెలగాటం ఆడినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు.
గతంలో ఇదే పడవ ప్రయాణాల సమయంలో జరిగిన ప్రమాదాల్లో పలువురు గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనలను గుర్తు చేస్తూ, అలాంటి ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గర్భిణులు, విద్యార్థులు, వృద్ధులు, రైతులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని, అప్పట్లో గ్రామాలు పూర్తిగా ఒంటరిగా మారిపోతున్నాయని చెప్పారు.
కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ సమయంలోనే ప్రజల ప్రాణాలను కాపాడే ఈ రహదారి నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ను చిట్టం మురళి కోరారు.
ఈ రహదారి పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో కూడా గిరిజన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా సకాలంలో గ్రామాలకు చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
వినతిపత్రాలను స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ సమస్యల తీవ్రతను గుర్తించి సంబంధిత మండల ప్రజా పరిషత్ అధికారులతో వెంటనే ఫోన్లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చిట్టం మురళి తెలిపారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చెప్పారు.
ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. అనంతగిరి మండలంలోని ప్రతి గిరిజన గ్రామానికి మౌలిక సదుపాయాలు అందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, వైద్యం, విద్య వంటి ప్రాథమిక అవసరాల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి పాంగి లక్ష్మణ్ పాల్గొని వినతిపత్రాల సమర్పణలో సహకరించారు.

# శెట్టిపల్లి గ్రామ అభివృద్ధికి అండగా ఉంటా ఉప్పల వెంకటేష్

**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
అమనగల్ మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. హైదరాబాద్లోని వారి నివాసంలో శెట్టిపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు సేవా కార్యక్రమాల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఉప్పల వెంకటేష్ . మాట్లాడుతూ, “శెట్టిపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను. ప్రజలకు



అవసరమైన ప్రతి సేవా కార్యక్రమంలో నా వంతు సహకారం అందిస్తాను. గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం సేవ చేస్తాను“ అని హామీ ఇచ్చారు.
ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉప్పల వెంకటేష్ . సేవా భావాన్ని గుర్తించి, శెట్టిపల్లి గ్రామంలో కూడా ఈ సేవలను మరింత విస్తరించాలనే సంకల్పంతో గ్రామస్తులు ఏకమై ముందుకు రావడం అభినందనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, 10వ వార్డు సభ్యుడు అభిలాష్, కేశయ్య, మైసయ్య, పోశయ్య, అంజయ్య, జగదీష్, యాదయ్య, రమేష్, బుచ్చయ్య, రాములయ్య, శ్రీను, బారయ్య, వెంకటయ్య తదితర గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
గురువారం మధ్యాహ్నం ఆమనగల్ పట్టణంలో నిర్వహించిన మహాకవి, ప్రజా గాయకుడు, విప్లవ సాంస్కృతిక ఉద్యమకారుడు గద్దర్ శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గద్దర్ తన పాటలు, కవిత్వం ద్వారా సమాజంలోని అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి సామాజిక న్యాయం, సమానత్వం, మానవ విలువల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.
ప్రజల సమస్యలను తన కళారూపాల ద్వారా దేశవ్యాప్తంగా చాటి చెప్పి సామాజిక చైతన్యాన్ని




పెంపొందించడంలో గద్దర్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు.
గద్దర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. తెలుగు సాహిత్యం, జానపద కళారంగం, ప్రజా ఉద్యమాల చరిత్రలో గద్దర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లాయర్ శర్మ, మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కళాకారులు, తదితరులు పాల్గోన్నారు.

# బీజేపీ బలోపేతంలో వెనకబడిన మొగల్తూరు మండలం

- సరైన నాయకత్వం లేక పార్టీ విస్తరణపై ప్రభావం.?
- అభిమానుల్లో పెరుగుతున్న అసంతృప్తి
- నాయకత్వం మార్పు పై కసరత్తు కు ఒత్తిడి




**మొగల్తూరు ఆగష్టు 06 జనసముద్రం ప్రతినిధి**

మొగల్తూరు మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలోపేతం ఆశించిన స్థాయిలో జరగడం లేదనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. పార్టీ విస్తరణ కోసం దూకుడుగా పనిచేసే నాయకత్వం లేకపోవడంతో గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలు మందగించాయని పలువురుకార్యకర్తలు,అభిమానులుఅభిప్రాయపడుతున్నారు. నిన్నకాక మొన్న జరిగిన కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పుట్టినరోజు వేడుకల్లో ఆశించినంతగా హడావిడి కనిపించలేదని అభిమానులు విమర్శిస్తున్నారు. నాయకులు ఈ వ్యవహార ధోరణితో కొనసాగితే పార్టీ మనుగడ కష్టమని కొందరు బిజెపి అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు పరిమితంగానే జరుగుతున్నాయని, కొత్త సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, ప్రభుత్వ పథకాల ప్రచారం వంటి అంశాల్లో చురుకుదనం కనిపించడం లేదని పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు. ప్రజల్లో పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణ లోపించిందని వారు అంటున్నారు. పార్టీని ముందుకు నడిపించే సమర్థవంతమైన నాయకుడిని నియమించి, మండలంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడే నాయకత్వం ఉంటేనే పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

అయితే, ఈ విమర్శలపై స్థానిక బీజేపీ నాయకులు ఇంకా అధికారికంగా స్పందించలేదు. పార్టీ బలోపేతానికి రాష్ట్ర, జిల్లా నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అభిమానులు కోరుతున్నారు.

# ఘనంగా జక్కంపూడి 73వ జయంతి వేడుకలు





**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు06,జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల కేంద్రంలో మదర్ థెరిసా సెంటర్ నందు దివంగత మాజీ మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహనరావు 73వ జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి నాయకులు పెదపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆయన నియోజవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలవల వెంకట్ రాజు, చిరువురి మధు, ద్వారంపూడి రామకృష్ణ, కొంద్రపు ముత్యాలు, అధికారి శ్రీను, తోరం పోసియ్య, ఈత వీరబాబు, మట్ట నాగయ్య, బైరాజ్ మురళి రాజు, కసే సత్తిబాబు, ముల్లా నైస్ స్వామి, గుత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఘన శ్రీకారం

- ఏలూరు జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ
- శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 06,**

ఏలూరు జిల్లా కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో అమరావతి ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఏలూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

సంయుక్తంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ, క్రీడలు కేవలం ఆటలు మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో విస్తృతంగా పోటీలు నిర్వహిస్తోందని తెలిపారు, రాష్ట్రంలోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు తన ప్రతిభను చాటుకొని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షించారు, ఏలూరు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జగదీశ్వరి ఆకాంక్షించారు,

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా శిక్షకులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అజ్జయ్య స్వామికి విశేష పూజలు

- స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నియమనిష్టి తో సుందరంగా పుష్పాలంకరణ.
- కోరిన భక్తుల పట్ల కోరికలు తీర్చే గొప్ప మహిమానితుడు అజ్జయ్య స్వామి.
- స్వామివారికి ప్రతి సోమవారం, గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



**కుందుర్పి, ఆగస్టు 6 (జనసముద్రం న్యూస్):**

మండలంలోని కుందుర్పి లో శ్రీ అజ్జయ్య స్వామి దేవాలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పూజారి తిప్పే స్వామి ఆధ్వరంలో అభిషేకం, అర్చనలు, అలంకరణ పూజలు నిర్వహించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో భజనలు, నామసంకీర్తనలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ భక్తుల కోరికలు నెరవేరాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ను మర్యాదపూర్వకంగా కలిసిన రోహిత్ చౌదరి ఐపిఎస్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 6:**

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ను పల్నాడు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ (ఏఎస్పీ) రోహిత్ చౌదరి ఐపిఎస్ జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని ఆమె ఛాంబర్ లో గురువారం మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.

# స్పోర్ట్స్ కోటా అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలి

**జనసముద్రం రిపోర్టర్. కె. వెంకటేష్. తేదీ ఆగస్టు 6 చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం**




మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష డీఎస్సీ2025లో జరిగిన అక్రమాలు మరీ ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాల ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై స్వతంత్ర సంస్థ సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బంగారుపాళ్యం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ఈ దీక్షలను ప్రారంభించిన పూతలపట్టు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్! ఎం.సునీల్ కుమార్ మాట్లాడుతూ, డీఎస్సీ2025లో ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ఎంపికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. నిజమైన క్రీడాకారులకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు, అర్హతల పరిశీలనలో పారదర్శకత లేకపోవడం, ఎంపికలపై వస్తున్న సందేహాలు యువతలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని , డి ఎస్ సి కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్న పురం నవీన్ టాపర్ గా రావడం అనుమానాస్పదంగా ఉన్నదని పేర్కొన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరోపణలను ఖండించడం లేదా దాటవేయడం కాకుండా, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థతో నిష్పాక్షిక విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. విచారణలో ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే వారి హోదా, స్థాయితో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

డీఎస్సీ నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వేలాది మంది నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితికి రాజకీయంగా, పరిపాలనా పరంగా బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా కష్టపడి సిద్ధమవుతున్న అభ్యర్థులకు న్యాయం జరగాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్పోర్ట్స్ కోటాతో పాటు డీఎస్సీ మొత్తం నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని , ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యా కానుక, పాఠ్యపుస్తకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేయడంతో పాటు నియామకాల్లో అక్రమాలకు తావులేకుండా వ్యవహరించాలని కోరారు. నిరుద్యోగ యువత హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఎం.సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

రిలే నిరాహార దీక్షల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన మరియు విద్యార్థి విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డి ఎస్ సి అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎలలితకుమారి,జడ్పి వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, బంగారుపాళ్యం, ఐరాల,తవణంపల్లి యాదమరి మండల కన్వీనర్లు పాలేరు రామచంద్రారెడ్డి,బుజ్జిరెడ్డి హరి రెడ్డి,ఐరాల ఎంపిపి మోహన్, యాదమరి ఎంపిపి సురేష్, బంగారుపాళ్యం వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, తవణంపల్లి వైస్ ఎంపిపి శోభా బాబు రెడ్డి,కాణిపాకం దేవస్థానం కమిటీ మాజీ చైర్మెన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు మనోహర్,సీనియర్ నాయకులు థామస్,దత్తాత్రేయ రెడ్డి,మనోహర్ రెడ్డి,

జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శులు త్యాగరాజులు, మునింద్ర,సుబ్రమణ్యం, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, జిల్లా మైనార్టీ కార్యదర్శి సల్మాన్, జిల్లా మేధావుల విభాగం కార్యదర్శి నవీన్ రెడ్డి, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు మంజునాథ్,

నియోజకవర్గం పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, నియోజకవర్గం బుత్ కమిటీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,ఐరాల మండల కో ఆప్షన్ సభ్యులు

బంగారుపాళ్యంమండలంఎస్సీ,యువజన,మహిళా, ఆర్టిఐ,రైతు, మైనార్టీ, పంచాయతీ రాజ్,సోషల్ మీడియా,ట్రేడ్‌యునియన్‌అధ్యక్షులునాగారాజా,గజేంద్ర,వాణిప్రియా, సురేంద్ర,అరుణామల్ రెడ్డి, షాకీర్,సుబ్రమణ్యం, శైలేష్ బాబు,రియాజ్, మాజీ యువజన విభాగం అధ్యక్షులు, జగదీష్, కార్తిక్, ఐరాల మండలం ప్రచార విభాగం అధ్యక్షులు భరత్, మాజీ సోషల్ మీడియా అధ్యక్షుడు పవన్,బి.సి.నాయకులు కోదండ, మాజీ సర్పంచ్ లు మనోహరి శేఖర్ రెడ్డి,శ్రీనివాసులు,మాజీ వైస్ సర్పంచ్ లు కుమారస్వామి,రఘు, నాయకులు కమల్నాథ్ రెడ్డి, ముబారక్,జగదీష్,ఖాదర్,మూర్తి, అశోక్ రెడ్డి,హరి,ప్రభాకర్ రెడ్డి,సోమయాజులు,అజయ్, కిరణ్,విజయ్ కుమార్, చిన్నా,రవి,చంద్ర,జేమ్స్,రాజా, అజిత్,యువాన్,మేఘనాథ్,రవి,చంద్ర, మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: మాదిరాజు శ్రీనివాస్

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 06/ జనసముద్రం న్యూస్ :**





స్థానిక రఘుదేవపురంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు, అభయాంజనేయ స్వామి వారి విగ్రహాలను ధ్వంసం చేసిన అసాంఘిక శక్తులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తూర్పుగోదావరి జిల్లా బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

పవిత్రమైన శ్రావణమాసం ప్రారంభమవుతున్న సమయంలో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం యావత్ హిందూ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘాతుకం వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు పోలీసులు లోతుగా దర్యాప్తు జరపాలని, స్థానిక ఎమ్మెల్యే పరమ భక్తులు, దేవాలయాలు నిర్మించిన వ్యక్తిగా అనుభవం ఉన్నందున తక్షణమే స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండా సోంబాబు, ఆరాధ్యుల రమేష్, రామకృష్ణ (బున్నీ), పల్లేటి సత్యనారాయణ, రామకృష్ణ, మడిచర్ల మూర్తి,దూళ్ళ సూర్యనారాయణ, రవీంద్ర, మద్దూరి నాగార్జున శర్మ,హనుమంతువఝ్జలసత్యనారాయణ, ఆరాధ్యుల సాయి,ఆర్ఎస్ఎస్సుబ్బరాజు, సత్యం రమేష్ బాబు, హెచ్. శేషగిరి, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# సాలాబాద్ తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

## 400 మీటర్ల నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే సమస్య తీరే అవకాశం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఆగస్టు 06**

ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభించారు. గ్రామంలో నీటి సరఫరా పరిస్థితులను ఆర్‌డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా) ఏఈ దివ్యభారతి, క్వాలిటీ కంట్రోల్ ఏఈ జగదీష్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యకు గల కారణాలను అధ్యయనం చేశారు.

గ్రామంలోని పైప్‌లైన్ మార్గం, నీటి పంపిణీ విధానం, ఎత్తుతక్కువ ప్రాంతాలు, నీటి ఒత్తిడి వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు, సుమారు 400 మీటర్ల మేర నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే సాలాబాద్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ ప్రతిపాదనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన పరిపాలనా అనుమతులు పొందిన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

గ్రామ ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

తాగునీటి సమస్యపై అధికారులు స్పందించి గ్రామాన్ని ప్రత్యక్షంగా సందర్శించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని గ్రామస్థులు వ్యక్తం చేశారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జి పాల్గొని గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను అధికారులకు వివరించారు. సమస్యను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

# ఈనెల 9న జరుగనున్న నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి బోనాల జాతర మహోత్సవం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ఆగష్టు 6:**

పల్నాడు జిల్లాలో మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని అడిగొప్పల నిదానంపాడు లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మి అమ్మవారి బోనాల జాతర మహోత్సవం ఈనెల 9వ తేదీన జరుగుతుందని ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు (బిఎ) తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యంత వైభవంగా నిర్వహించే ఈ బోనాల జాతర మహోత్సవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని, జాతర మహోత్సవంలో నిర్వహించే ప్రత్యేక విద్యుత్ కాంతులను, తారా జువ్వల విన్యాసాలను తిలకించి, అమ్మవారి మహా ప్రసాదాలను స్వీకరించవలసినదిగా కోరుతున్నానని అన్నారు.



అడిగొప్పల నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 06/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలంలో బొబ్బిలంక, ములకలంక, జాలిముడి, కాటవరం, మునికూడలి, రాజంపేట, వెదుళ్లపల్లి గ్రామాల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి పనుల కారణంగా నేటి నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. దీని కారణంగా గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్‌కు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్. శామ్యూల్ ఓ ప్రకటనలో తెలిపారు.

# అతిథి అధ్యాపక పోస్టు భర్తీ కొరకు ఆహ్వానం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 06/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం నందు అతిథి అధ్యాపక పోస్టు భర్తీ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము అని కళాశాల ప్రిన్సిపాల్ డి వి ఎన్ శ్రీరామ్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టు కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులతో పాటు ఏపీ సెట్, నెట్, పీహెచ్డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఈ నెల 12వ తేదీ బుధవారం నాడు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని శ్రీరామ్ మూర్తి తెలిపారు.


# రాజముద్రతో 21 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది ఆగస్టు 6**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం వెలగలపాలెం పంచాయతీ పరిధిలోని తాడిచెట్లపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 21 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఉప తహసీల్దార్ అప్పన్న దొర పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ రైతులకు పాస్ పుస్తకాలను అందజేస్తూ భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.
కార్యక్రమంలో పంచాయతీ గ్రామ రెవెన్యూ అధికారి జి. చిరంజీవి పడాల్, గ్రామ సర్వేయర్ కె. శివ, సర్పంచ్ ఈ. రత్నకుమారి, ఉప సర్పంచ్ ఎం. వెంకటేశ్వర్లు, పీసా ఉపాధ్యక్షుడు ఈ. రాజు, వార్డు సభ్యుడు జోగయ్య, జనసేన పంచాయతీ అధ్యక్షుడు కె. రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకుడు, పీసా ఉపాధ్యక్షుడు ఇడావాడ సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి ఫొటో ముద్రించి పంపిణీ చేశారని, ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తోందని అన్నారు.
అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారులు, మౌలిక వసతులు సహా పలు రంగాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందని, గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. కార్యక్రమం అనంతరం రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 6**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ తెలిపారు.జువాలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, బోటనీ, కంప్యూటర్ అప్లికేషన్స్, ఫిజిక్స్, తెలుగు విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో ఎం.ఏ./ఎం.ఎస్సీ.లో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్ఇటీ /ఎన్ఇటీ /పిహెచ్.డి అర్హతలు కలిగిన వారికి ఎంపిక ప్రక్రియలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అసలు ధ్రువపత్రాలు,



జిరాక్స్ ప్రతులు మరియు ఇతర అవసరమైన పత్రాలతో కళాశాలలో ప్రత్యక్షంగా హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 7 (శుక్రవారం) సాయంత్రం 4 గంటల వరకు గడువు ఉందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. కె. సుధ కోరారు.

# శిరిడి సాయి వసతి మందిరం నందు అన్నదానం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 06/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక రాజుపాలెం నాలుగు బొమ్మల సెంటర్ వద్ద గల శ్రీ శిరిడి సాయి బాబా వసతి మందిరం నందు 150 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంటా గణేశ్వరరావు, రత్నం దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆహారాన్ని వృద్ధుల ఇళ్లకే నేరుగా వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి మందిర సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు..! జంగమహేశ్వరపాడు ప్రచారంలో జూలకంటి గౌతమ్ రెడ్డి..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ఆగష్టు 6:**
రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గం పరిధిలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు పడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. గురువారం దుర్గి మండల పరిధిలోని జంగమహేశ్వరపాడు, కాకిరాల, మించాలపాడు గ్రామాల్లో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం – ప్రతి ఇంటికీ మీ జూలకంటి" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేపట్టారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్దే ద్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగా బ్రహ్మయ్య (దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్), జానకిరామయ్య, మాగులూరి నారయ్య, సింగు నాగేశ్వరరావు, యాగంటి నరేష్, విజయ్, కంఠం బ్రహ్మయ్య, పాశం కొండ, ఆవుల జల్లయ్య, గుమ్మా ఆంజనేయులు, గుమ్మా వెంకటేశ్వర్లు, పాశం అంజి, ఆవుల కొండ తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్య ప్రాప్తిరస్తుకు భిన్నంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం

**- ఆవరణ అభివృద్ధి పేరుతో డంపింగ్ యార్డు చెత్త.. తీవ్ర ఆరోపణలు**
**- డంపింగ్ యార్డ్ చెత్త వ్యవహారంపై వైసీపీ నేత గుడాల గోపి తీవ్ర విమర్శలు**
**- అధికారులు, కాంట్రాక్టర్‌పై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్**
**- జనరల్ ఆసుపత్రి ఏర్పాటుకై ప్రజలు డిమాండ్**










**పాలకొల్లు ఆగష్టు 06 జనసముద్రం ప్రతినిధి**
పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో చేపడుతున్న ఆవరణ అభివృద్ధి పనులు వివాదాస్పదంగా మారాయి. అభివృద్ధి పేరుతో డంపింగ్ యార్డులోని చెత్తను ఆసుపత్రి ఆవరణలోకి తీసుకొచ్చి వేస్తున్నారంటూ వైసీపీ నేత గుడాల గోపి మంత్రి నిమ్మల రామానాయుడు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు తీవ్ర ఆరోపణలు చేసారు. అభివృద్ధి పేరుతో డంపింగ్ యార్డ్ లో చేస్తున్న తీసుకొచ్చి ఇక్కడ వేయమని చెప్పింది ఎవరని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ లెక్కలేని తనంగా వ్యవహరిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రోగులు, వారి సహాయకులు సంచరించే ప్రదేశంలో చెత్తను పోయడం వల్ల దుర్వాసనతో పాటు అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి అంటేనే రోగాలు తగ్గించుకునే నిలయంగా పేద ప్రజలు భావిస్తూ ఉంటారు. ఆరోగ్యం బాగు చేసుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రోజువారీగా సుమారు వంద మంది రోగులు ఆసుపత్రిని సందర్శిస్తూ ఉంటారు. అయితే అభివృద్ధి పేరుతో డంపింగ్ యార్డ్ లోనే చెప్తాను పోయడం వల్ల సమస్య తగ్గించుకోవడానికి వచ్చే రోగులకు కొత్త రోగాలు చుట్టుకొనే అవకాశం ఉందని ఆసుపత్రి రోగులు అభిప్రాయపడుతున్నారు. అని వైసీపీ నేత గుడాల గోపి వాక్యానించారు.

**మంత్రి రమానాయుడు సీరియస్**
ఈ అంశంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. బాధ్యులైన అధికారులతో పాటు కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి, పూర్తి వివరాలు సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

**జనరల్ ఆసుపత్రికై డిమాండ్**
మరోవైపు, పాలకొల్లులో జనరల్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ప్రజలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. జనరల్ ఆస్పత్రి ఉమ్మడి జిల్లాల హెడ్ క్వార్టర్ లోని ఉన్నాయని జిల్లాల విభజన జరిగినా జనరల్ ఆసుపత్రి ఇప్పటికీ విభజించిన జిల్లాలకు ఏర్పాటు కాలేదని తద్వారా మెరుగైన వైద్య సేవలు కావాలంటే ఉమ్మడి జిల్లాల హెడ్ క్వార్టర్లకు అధిక ధనం వెచ్చించి అంబులెన్స్ ద్వారా రోగులను తరలించే ప్రక్రియ కొనసాగుతుందని పాలకొల్లు సమీపంలో స్థలం అందుబాటులో ఉన్నందున జనరల్ ఆస్పత్రి ఏర్పాటుకై అధికారులు మంత్రులు ప్రత్యేక దృష్టి సారించి జనరల్ ఆస్పత్రి ఏర్పాటు చేసి చుట్టుపక్కల ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు రోగులు కోరుతున్నారు. ఆసుపత్రి కి చెందిన ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ పూర్తిస్థాయి వైద్య సేవలు జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన పనులు మాత్రం ముందుకు సాగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న ఆసుపత్రిలో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆధునిక వసతులతో కూడిన జనరల్ ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జల వనరుల శాఖ మంత్రిగా ఉన్నందున జనరల్ ఆసుపత్రి ఏర్పాటు ఇంకా సుముగం అవుతుందని స్థానిక ప్రజలు రోగులు అభిప్రాయపడుతున్నారు.
ఆరోగ్య సేవలు మెరుగుపడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణమే వివాదాలకు కేంద్రంగా మారడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కుక్కునూరు మండల కేంద్రం లో బి జె పి మండల కమిటీ సమావేశం.

**- మండలం లో పలు సమస్యల గురించి చర్చించిన నాయకులు.**
**- రాబోయే స్థానిక ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని సూచన.**







**కుక్కునూరు, ది 06 ఆగస్టు 2026, జనసముద్రం ప్రతినిధి.**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకుల సమావేశం కుక్కునూరు మండల అధ్యక్షులు కేవీఎం దొర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలో గల పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గుండుగూడెం గ్రామానికి మంచినీటి సదుపాయం కోసం ఏర్పాటుచేసిన పైపులైన్లు విద్యుత్ సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్న విషయంలో సమస్యకు పరిష్కారం దిశగా కృషి చేయాలని నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా ప్రధాన రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బూరుగువాయి గ్రామానికి మెరుగైన రోడ్డు సదుపాయం లేక అక్కడ గిరిజన ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ సమస్య పరిష్కారం గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ ఏలూరు జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మీనాచార్యులు గారు మాట్లాడుతూ కుకునూరు మండలంలో పార్టీ బలోపేతం అవుతుందని మండలంలో గల అన్ని గ్రామాలలో కార్యకర్తలు తయారవుతున్నందున రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయుటకు నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు.
ఈ సమావేశంలో కుక్కునూరు మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, కార్యదర్శులు వేములపల్లి శేషగిరి యాదవ్, తంగేళ్లపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు నందిగామ వెంకటాచారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పేట ఆనంద్, యువ మోర్చా నాయకులు బొల్లు చైతన్య, నూతన కార్యవర్గ సభ్యులుసామానిఅన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులభవిష్యత్తుతో ఆటలాడవద్దు వాళ్ల చదువు లతో చెలగాటం వద్దు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎస్. ఎఫ్.) డిమాండ్



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది ఆగస్టు 6**
అల్లూరి జిల్లా పాడేరు మారిక వలస గిరిజన గురుకుల పాఠశాలలో 5,6,7 తరగతులు చదువుతున్నా విద్యార్థులను అక్కడే కొనసాగేలా అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.
స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడొద్దు. 5,6,7 తరగతి విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు.
గిరిజన విద్యార్థులకు మంచిగా విద్య బోధన చేసి అభివృద్ధి చెందేలా చొరవ తీసుకోవాలి.
విద్యార్థులకు అధికారులు ఇబ్బంది పెడితే న్యాయమైనా ఆందోళన చేస్తామని( ఏ. ఐ. ఎస్. ఎఫ్, ఎస్. ఎఫ్. ఐ.) ఆధ్వర్యంలో తల్లిదండ్రులు హేచ్చరిక.
మారికవలస గిరిజన గురుకుల పాఠశాలలో 5,6,7 తరగతులు చదువుతున్నా విద్యార్థులకు అక్కడే చదువు కొనసాగేలా అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని(, ఏ. ఐ ఎస్. ఎఫ్, ఎస్. ఎఫ్. ఐ. )ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులు గురువారం కలెక్టరేట్ గేటు బయట ఆందోళన చేశారు.
ఈ సందర్భంగా ఏ. ఐ ఎస్. ఎఫ్.జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్, ఎస్.ఎఫ్. ఐ.జిల్లా అధ్యక్షులు పి. జీవన్ కృష్ణ పిల్లల తల్లిదండ్రులు విలేకరులతో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో మారికవలస స్కూల్ లో 5,6,7 తరగతులు చదువుతున్నా విద్యార్థులను టి. సి తీసుకుని వెళ్లిపొమ్మని స్కూల్ ప్రిన్సిపాల్, సంబంధిత అధికారుల నుంచి అక్రమంగా బెదిరిస్తున్నారని అన్నారు.
వినతిపత్రం ఇవ్వడానికి తల్లిదండ్రులు కలెక్టర్ గారి దగ్గరకు వెళ్తే ఒకవైపు సానుకూలంగా స్పందిస్తూ విద్యార్థులు అక్కడే ఉంటారు. తల్లిదండ్రులు ఆందోళన చేయవద్దని హామీ ఇస్తూ, మరో వైపు ప్రిన్సిపాల్ అఫ్ సెక్రటరీ గారు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఖాళీ చేయించండి అంటున్నారు. మారికవలస గిరిజన గురుకుల పాఠశాలలో జాయిన్ అవ్వాలంటే ఎంట్రన్స్ పరీక్షలు రాసి మంచి మార్కులు వస్తేనే జాయిన్ చేసుకుంటారన్నారు. ఇప్పుడు అక్కడ నుంచి తీసుకు వస్తే అలాంటి ఇంకో స్కూల్ ఎక్కడ ఉంది, ఎక్కడ జాయిన్ చేయాలనీ అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు.
ఇలా జరుగుతుందని మీకు ముందే తెలిసినప్పుడు జాయిన్ చేసుకోకుండా ఆపాల్సింది. అయితే అటువంటి మంచి పాఠశాల ఎక్కడ లేదన్నారు.
ఇప్పటికైనా అధికారులు గిరిజన విద్యార్థుల ఆవేదనను గుర్తు చేసుకుని ఆ స్కూల్ గిరిజన స్టూడెంట్స్ విద్యాబోధన స్కూల్ అలాగే ఉంచాలని, స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ కోసం ప్రత్యేకంగా స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. స్టూడెంట్స్ కు ప్రిన్సిపాల్ నుంచి లేదా అధికారులనుంచి ఎటువంటి బెదిరించే ప్రయత్నం చేయకుండా మారికవలస గిరిజన గురుకుల పాఠశాలలో మంచిగా విద్యాభోదనాలు జరిగేలా చొరవతీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున అధికారులపై, ప్రభుత్వం పై శాంతియుత నిరసన ధర్నా, దీక్షలు చేస్తామని హేచ్చరిస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మంజంగి రమేష్, స్కూల్ చైర్మన్ కే రాజేష్, సమర్ప త్రినాథ్, జి రామస్వామి, ఏ రాంబాబు, G చిట్టీ బాబు, జి రాజారావు, కూడా శేషు, జి వెంకటస్వామి, గ్రా ధర్మారావు, వి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ









**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగస్టు 6;**
బీజేపి విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార జాతాలు, పాదయాత్రలు, సెప్టెంబర్ 1న జరుగు ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని, సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతున్న పాదయాత్రలు సందర్భంగా గురువారం ఏంజెల్ టాకీస్ వద్ద ప్రచార పాదయాత్రను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ప్రారంభించి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లదానం వెలికితీత, దేశీయత, మేక్ ఇన్ ఇండియా, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ నిధి , సమగ్రాభివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బిజెపి సర్కార్ ప్రజలో ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో, భావం పేరుతో, భాష పేరుతో వైశ్యమ్య రాజకీయాలకు పాల్పడుతూ దేవుడి పేరుతో దేశభక్తి పేరుతో రాజకీయ లబ్ధికి వాడుకుంటూ సిబిఐ, ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఇటు ఎన్నికల కమిషన్ ను, ఆటో న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తూ బిజెపి ఇతర రాష్ట్రాలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భారత రాజ్యాంగానికి తూర్పు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, నిరంకుశ పాలనకు నిస్సిగ్గుగా ప్రకటిస్తోందని వారు విమర్శించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికిన నరేంద్ర మోడీ ప్రతి ఏటా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పెట్టుబడుల భారాన్ని పెంచుతూ రాయితీలను కుదిస్తూ కనీస మద్దతు ధరపై కనికరం చూపకుండా, గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించకుండా, అతివృష్టి, అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణ విముక్తుల్ని చేయడానికి ససేమిరా అంటూ సాగు చట్టాల పేరుతో వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి రైతులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తున్నారన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండి శ్రమజీవుల రక్త మాంసాలతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కటొక్కటిగా తెగ నమ్ముతూ కార్మిక చట్టాలను సమూలంగా మార్పులు చేసి శ్రమదోపిడీకి ద్వారాలు తెరిచారన్నారు.

విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకుండా ఒక పక్కా ప్రణాళికతో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేటు సంస్థలపై ఆధారపడే స్థితికి నెట్టారన్నారు. యూనివర్సిటీలకు నిధులు నియామకాలు చేపట్టకుండా రాష్ట్రాలకు ఉన్న హక్కులు అవకాశాలను కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని ఎక్కించాలని చూస్తున్నారన్నారు. వరుస పేపర్ లీకేజీలతో ప్రభుత్వ మీద నమ్మకం కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని అరికట్టడంలో విఫలమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్న ప్రజల డిమాండ్ ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలకు సమాధి కడుతుందన్నారు.

మహిళలను గౌరవిస్తాం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు డీ లిమిటేషన్ , మహిళా బిల్లుకు ముడిపెట్టి చట్టసభల్లో 33 .3శాతం రిజర్వేషన్ బిల్లు వీగిపోయేటట్లు చేసిందన్నారు. వీరు ఏలుబడిలో మైనర్ బాలికలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, బాబాల పేరుతో, మంత్రాల పేరుతో మూఢ విశ్వాసాలను పెంచి పోషిస్తున్నది అన్నారు.

ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీల హక్కులు అడుగడుగునా కాలరాస్తూ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల వారీగా జనగణనలో కుల గణన నిర్వహించాలని ఒకవైపు ఉద్యమం సాగుతుంటే అందుకు భిన్నంగా ఎస్ ఐ ఆర్ పేరుతో ఆయా వర్గాలను అణచివేయాలని చూస్తోందన్నారు.

ఒకే నోటు, ఒకే పన్ను ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని అందుకోసం డిమానిటైజేషన్, జిఎస్టి తెచ్చిందని ఈ రెండింటి వల్ల ప్రజలకు అదనంగా ఒరిగిందేమీ లేదని దేశంలో కావలసినన్ని సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ వాటిని మానవ వనరులకు అనుసంధానించి ఉత్పాదక రంగంలో యువత ను భాగస్వామ్యం చేసి తలసరి ఆదాయాన్ని పెంచి ప్రపంచ దేశాలతో విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగం, పర్యాటక రంగం పోటీపడే విధంగా పరిశోధనలు అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేస్తూ సంపదనంతా కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించి వారి ఆదాయాన్ని జాతీయ ఆదాయంగా చూపిస్తూ ప్రపంచ దేశాలలో వారిని అపర కుబేరులతో పోటీ పడేందుకు ప్రభుత్వమే వారికి ఎర్ర తివాచీ పరిచి మద్దతు పలుకుతుందన్నారు. సంపద సృష్టిలో భాగస్వామ్యమైన శ్రమజీవులకు సంపద పంపిణీ చేయకుండా ఉన్నవాడికి లేనివాడికి అంతరాన్ని పెంచే ఆకలి, పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం, నిరక్షరాస్యతను యధావిధిగా కొనసాగిస్తుందన్నారు. కోతలో వాతలు ప్రజల పైన, ఆదాయం అంబానీ ఆదానీలకు దోచిపెట్టడం వరకే పరిమితం కాకుండా దేశంలో సకల సమస్యల పరిష్కారానికి అయోధ్యలో రామ మందిరం నిర్మాణమే ఏకైక శరణ్యమని మాట్లాడిన మనువాదులు అయోధ్యలో వసువులైన డబ్బులు, వెండి, బంగారం అపహరించిన ఇంటి దొంగలను ఎందుకు పట్టుకోరని వారు నిలదీశారు. రాష్ట్రానికి రావలసిన హక్కులు అవకాశాలు విభజన హామీలు అమలు వంటి విషయాలపై నిలదీయలేని డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా,రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం పూర్తి, రాష్ట్ర రాజధాని నిర్మాణం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వంటి వాటిపై డబల్ ఇంజన్ సర్కార్ సాధించుకోకపోతే ఇంకెప్పుడు సాధిస్తారని వారు సూటిగా ప్రశ్నించారు.

ప్రశ్నించడం కోసమే పుట్టిన జనసేన అధికారాన్ని పంచుకున్న తర్వాత ప్రశ్నించిన రావణ్ పై ఎందుకు కక్షగట్టి పోలీస్ కేసులు పెట్టి హింసకు పాల్పడుతోందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ మెడలు వంచి దేశం కోసం జాతిని ఏకం చేసే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, కోయ శీను, యు.రాజు ప్రసాదు, అంజయ్య, హర్ష మహిళా సమైక్య నాయకురాలు ఎస్ దేవి, విజయ, పాలపర్తి లక్ష్మి, మొగిలి అనురాధ, రాధిక, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అరుతడి పంటలను ప్రోత్సహించండి. డాక్టర్ .పి. వి సత్యనారాయణ

- ఎల్ నినో నేపథ్యంలో ప్రత్తి పంట రక్షణకు 19:19:19 ఎరువు పిచికారి; ఆరుతడి పంటల వైపు రైతులను ఆకర్షించండి డా. పి.వి. సత్యనారాయణ సూచనలు
- కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల వ్యవసాయ అధికారి డి పాప కుమారి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 06.**
మాచర్ల మండలం రాయవరం: ఆచార్య ఎన్జీరుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ రాయవరం గ్రామంలో ప్రత్తి పంటను సాగు గురించి, ఇతర ఖరీఫ్ పంటల స్థితిని పరిశీలించి రైతులకు సమగ్ర సలహాలు అందించారు.

ఎల్ నినో ప్రభావంతో వచ్చే వాతావరణ అస్థిరతల దృష్ట్యా డాక్టర్ సత్యనారాయణ చెప్పారు: ప్రస్తుతం రైతులు ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆగస్టు నెలలో మంచి వర్షాల అవకాశం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు, ఆ వర్షాలు ఈ సీజన్లో ప్రత్తి పంట నిలిచేలా మద్దతు ఇచ్చే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల ప్రత్తి పంట ఈ ఖరీఫ్లో బాగుండే అవకాశాలున్నాయని చెప్పారు.

ప్రత్తి పంటకు ప్రస్తుతం సంభవిస్తున్న "బెట్టు" సమస్యను ఎదుర్కోవడం కోసం ఆయన ఇచ్చిన ప్రాక్టికల్ సూచనలు:

నీటిలో కరిగే మల్టీ న్యూట్రియెంట్ 19:19:19 ఎరువును ఉపయోగించండి.

ఆ ద్రావణాన్ని ఐదు రోజుల అంతరాలతో మొత్తం మూడు సార్లు పిచికారి చేయాలని సూచించారు.

ఈ చర్య బెట్టు పరిస్థితులను దట్టించి విత్తన నిర్మాణం మరియు పత్రాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని చెప్పారు.

వర్షాల ప్రభావానికి సంబంధించి డాక్టర్ సత్యనారాయణ చెప్పారు:

మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలలో వర్షాలు జరగడంతో శ్రీశైలం-సాగర్ డ్యాములకు నీరు వచ్చే అవకాశముంది; అది స్థానికంగా ఆరుతడి పంటలకు సాగునీటి అవకాశాలను కలిగించవచ్చు. అందువల్ల: రైతులు నిరుత్సాహ పడకుండా వరికి బదులు ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము, చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని సూచించారు.

స్థానికంగా లభించిన నీటిని సద్వినియోగ పరుచుకొని ఈ ఖరీఫ్ లో మిర్చి సాగు కూడా ఆశాజనకంగా ఉంటుందని గుర్తు చేశారు.

పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నిపుణులు, అధికారులు మరియు స్థానికులు:

డా. జి. రామచంద్ర రావు విస్తరణ సంచాలకుడు, వ్యవసాయ విశ్వవిద్యాలయం
డా. ఎన్వీఎస్ఎస్. దుర్గాప్రసాద్ వ్యవసాయ పరిశోధన సహ సంచాలకులు (లామ్ ఫారం)
డా. చంద్రమోహన్ రెడ్డి ప్రధాన శాస్త్రవేత్త (మొక్కజొన్న)
డా. ఎన్. సాంబశివరావు ప్రధాన శాస్త్రవేత్త
డా. ఎం. నగేష్ పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త
జగదీశ్వర రెడ్డి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు, మాచర్ల
డి. పాప కుమారి వ్యవసాయ అధికారి
యం. మార్కండేయులు, బి. చౌదర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు
యం. శివా నాయక్, వి. మీనాబాయి రైతు సేవా కేంద్రాల సిబ్బంది
రాయవరం గ్రామ రైతులు

స్థానిక రైతులు డాక్టర్ సలహాలపై సానుకూల భావన వ్యక్తం చేసి, సూచనలను అమలులోకి తెస్తే పంట రక్షణలో ఉన్నత ఫలితాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.

# బాలారంలో ఇంటింటికీ తెలుగుదేశం

## ముఖ్య అతిథులుగా హాజరైన టీడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజవతి పాడేరు ఇంచార్జ్ ఈశ్వరి



**జిల్లా ఇంచార్జి ,జనసముద్రం న్యూస్ తేది ఆగస్టు 6**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కంఠారం,గ్రామపంచాయతీ పరిధిలోని బాలారంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు శ్రీమతి మోజోరు తేజోవతి తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ రెండేళ్ల నమ్మకం - సంక్షేమం - అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందించారు. ఇంటింటికి వెళ్లి ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. సంక్షేమ పథకాల రూపంలో ఏ కుటుంబానికి ఎంతెంత మేలు జరిగిందన్న విషయంపై అవగాహన కల్పించారు. రెండేళ్ల కాలంలోనే ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో తోడుగా నిలిస్తే మరింత మంచి చేసేందుకు అవకాశం ఉందని ఇరువురు నేతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు

కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వీర సత్యనారాయణ (దొరబాబు) కోపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ. మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి. క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి. కో క్లస్టర్ స్వాతికుమార్. చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారు సాంబమూర్తి. గర్రెంగి రాజేశ్వరి. తోకల దేవి. ఎస్టీ సెల్ అధ్యక్షులు బంటు లక్ష్మణ్. మండల బి సి సెల్ అధ్యక్షుడు రొంగల శ్రీను .యూనిట్ ఇంఛార్జి లు లోతా సింహాచలం గాలి చిన్నారావు. మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు. మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్ కసవరాజు అచ్చయ్య నాయుడు. జంపా వెంకట రమణ. మండల తెలుగు యువత కార్యదర్శి చక్క చంటి.ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బొంతుల రమేష్. ఇంధన చిట్టిబాబు. పాల్గొన్నారు

# మాచర్ల సమీపం న్యూటన్స్ ఇన్స్టిట్యూట్లో గ్రాడ్ గురు క్యాంపస్ డ్రైవ్

## 71 విద్యార్థులకు రూ.6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 06**
మాచర్ల పట్టణ సమీపంలోని న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్లో 05-08-2026 నాడు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్లో కళాశాలకు చెందిన 71 మంది విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందడంతో సంబరాలు నెలకొన్నాయి. ఈ క్యాంపస్ డ్రైవ్ను ప్రముఖ ఐటీ రిక్రూట్మెంట్ సంస్థ గ్రాడ్ గురు నిర్వహించింది.

సంస్థ శ్రేణులైన ఎంపిక ప్రక్రియ ద్వారా ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.6 లక్షలు అందనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

కార్యక్రమనిచ్చిన న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, ప్రిన్సిపాల్, మరియు ప్లేస్మెంట్ విభాగం ఈ ఫలితంపై సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ జున్నా శ్రీనివాస రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్ రెడ్డి , ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎన్. నరసింహారావు , వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వై. రాజారెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాసీం కు , విభాగ హెచ్ఓడీలు, అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది కలిసి ఉద్యోగాలుసాధించిన విద్యార్థులను అభినందించారు మరియు వారి భవిష్యత్తు ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు.

కళాశాల యాజమాన్యం తెలిపినట్టు, ఈ అద్భుత ఫలితం విద్యార్థుల శ్రమకు, కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన శిక్షణా కార్యక్రమాల విజయానికి సూచిక. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రముఖ సంస్థలను కళాశాలకు ఆహ్వానించి విద్యార్థులకు ఉత్తమ ఉద్యోగ అవకాశాలు అందజేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తామని వారు పేర్కొన్నారు.

క్యాంపస్ డ్రైవ్ విజయమవ్వడంపై విద్యార్థులు ఉత్సాహం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, శిక్షకులు మరియు సహపాఠులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

## సూపర్వైజర్ హుస్సేనమ్మ





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 6**
లక్కిరెడ్డిపల్లి మండలం సెక్టార్ చెంచలపల్లి అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాలు వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి హుస్సేన మ్మ గర్భవతులు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లి పాలు ఇవ్వాలని ఆ మురుపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఆమె పేర్కొన్నారు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం ద్వారా బిడ్డ శరీర ఎదుగుదలతో పాటు వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటారని ఆమె తెలియజేశారు తల్లి కి కూడా ఆమె తీసుకున్న ఆహార పదార్థాలు తొందరగా జీర్ణం అవుతాయని తెలిపారు బిడ్డ మురుపాలు తాగడం ద్వారా ఇన్ఫెక్షన్స్ డయేరియా బారిన పడకుండా ఉంటారని బాలింతలకు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు మాలతి శంకరా దేవి వెంకటసుబ్బమ్మ గర్భవతులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram